టెట్ – 2 తెలుగు – మెథడాలజీ

# 4. సాహిత్య ప్రక్రియలు - బోధన పద్ధతులు

1. ''రసాత్మకమయిన వాక్యం కావ్యం'' అని అన్నది?
ఎ) వామనుడు బి) విశ్వనాథుడు సి) భామహుడు డి) దండి
2. పీరియడ్ వ్యవధికి అనువుగా ఎంపిక చేసుకొన్న పద్య పాఠ్యాంశాన్ని ఏకాంశంగా భావించి బోధించే పద్ధతి?
ఎ) ఖండ పద్ధతి బి) చర్చా పద్ధతి సి) పఠన పద్ధతి డి) పూర్ణ పద్ధతి
3. పూర్ణ పద్ధతిని ఫలప్రదం గావించే సంవిధానాలలో ఉత్తమమైనది?
ఎ) ప్రశంసనా పద్ధతి బి) ప్రశ్నోత్తర పద్ధతి సి) ఖండ పద్ధతి డి) తాత్పర్య పద్ధతి
4. పాఠశాల స్థాయిలో అన్ని రకాల పాఠ్యాంశాల బోధన అత్యంత ప్రయోజనకారి అయిన బోధనా పద్ధతి?
ఎ) ప్రశ్నోత్తర పద్ధతి బి) పూర్ణ పద్ధతి సి) సారాంశ పద్ధతి డి) ఖండ పద్ధతి
5. 'ప్రవేశం' అనే సోపానంలోని ఉప సోపానం?
ఎ) పూర్వజ్ఞాన పరిశీలన బి) ఉన్ముఖీకరణ
సి) మొదటి రెండు డి) ప్రకాశ పఠనం
6. అభ్యసన పునర్బలనానికి, విరామకాల సద్వినియోగానికి ఉపయోగపడే సోపానం?
ఎ) పునర్విమర్శ బి) మూల్యాంకనం సి) ప్రదర్శనం డి) ఇంటిపని
7. కిందివాటిలో గద్య బోధన ఉద్దేశం?
ఎ) భావ గ్రహణ సామర్థ్యాన్ని కలగచేయడం
బి) సాహిత్యాభిరుచిని కలిగించడం
సి) విద్యార్థులలో భాషాజ్ఞానం అభివృద్ధి చేయడం డి) పైవన్నీ
8. 'సింహగిరి వచనములు' రచించిన వీరిని తెలుగులో గద్య వాఙ్మయానికి ఆద్యునిగా పేర్కొంటారు?
ఎ) కృష్ణమాచార్యులు బి) రంగాచార్యులు సి) అన్నమాచార్యులు డి) చిన్నయసూరి
9. ఏ పద్ధతిలో విద్యార్థులు స్వేచ్ఛగా, నిస్సంకోచంగా తమ అభిప్రాయాలు వ్యక్తీకరిస్తారు?
ఎ) ప్రదర్శన పద్ధతి బి) ఉపన్యాస పద్ధతి సి) చర్చా పద్ధతి డి) ఉదాహరణ పద్ధతి
10. 'ప్రదర్శనం' అనే సోపానంలో మొదటి ఉపసోపానం ?
ఎ) శీర్షికా ప్రకటన బి) రచయిత పరిచయం సి) ఉన్ముఖీకరణం డి) వ్యాకరణాంశాలు
11. 'బాల వ్యాకరణం' ఏ రకమైన వ్యాకరణం?
ఎ) చారిత్రాత్మక బి) వర్ణనాత్మక సి) తులనాత్మక డి) ప్రాయోగిక

12. భాషల మధ్య ఉండే జన్య జనక సంబంధాలను తెలిపే వ్యాకరణం?

ఎ) ప్రాయోగిక బి) తులనాత్మక సి) చారిత్రాత్మక డి) వర్ణనాత్మక

13. ఉదాహరణల సాయంతో సూత్రాన్ని ఊహించి చెప్పే పద్ధతి?

ఎ) అనుసంధాన బి) నిగమోపపత్తి సి) ప్రయోగ డి) అనుమానోపపత్తి

14. వ్యాసాన్ని ఏ భాషలో ప్రబంధ్, నిబంధ్ అని పిలుస్తారు?

ఎ) హిందీ బి) బెంగాలీ సి) ఒరియా డి) పైవన్నీ

15. పానుగంటి వారి 'సాక్షి' వ్యాసాలకు నేపథ్యం ఏ వ్యాసాలు?

ఎ) స్పెక్టేటర్ బి) టాట్లర్ సి) మాన్‌టైన్ డి) స్టీల్

16. విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న ఆలోచనా శక్తిని వెలికితీసి సృజనాత్మక రచన చేయడానికి ప్రోత్సహించడం ఏ రచనా బోధన ప్రధాన ఉద్దేశం?

ఎ) పద్య బోధన బి) ఉపవాచక బోధన సి) వ్యాస రచన డి) వ్యాకరణ రచన

17. ఉపవాచకానికి మరో పేరు?

ఎ) గౌణ వాచకం బి) పూరణ వాచకం

సి) విస్తార పఠన వాచకం డి) పైవన్నీ

18. ఉపవాచక బోధన ఉద్దేశం కానిది?

ఎ) విరామ కాలాన్ని సద్వినియోగం చేయడం

బి) పద, స్వరూప స్వభావాలను గ్రహింపజేయడం

సి) మౌన పఠన సామర్థ్యాన్ని పెంపొందించడం

డి) ఆత్మవిశ్వాసాన్ని కలిగించడం

19. తొలి తెలుగు కథానిక ?

ఎ) దిద్దుబాటు బి) సంస్కర్త హృదయం

సి) వడ్ల గింజలు డి) వాయులీనం

20. కిందివాటిలో కథాబోధన ఉద్దేశం?

ఎ) ఆలోచనా శక్తిని పెంపొందించడం

బి) మూర్తిమత్వ వికాసం కలిగించడం

సి) సభాకంపం తొలగింపజేయడం డి) పైవన్నీ

21. తొలి తెలుగు నాటకం?

ఎ) కన్యాశుల్కం బి) గయోపాఖ్యానం

సి) మంజరీ మధుకరీయం డి) వర విక్రయం

22. 'ఆంధ్రనాటక పితామహుడు' అని ఖ్యాతి పొందిన వారు?

ఎ) వై. భద్రాచార్యులు బి) గురజాడ అప్పారావు
సి) ధర్మవరం కృష్ణమాచార్యులు డి) కోదాడ రామచంద్ర శాస్త్రి

23. విద్యా పీఠాలలో 'అరణ్య కళాశాలల'ను గురించి ''భారతీయుల ఉత్కృష్ట ఆశయాలిచ్చుటనే పుష్పింపనారంభించెను'' అని చెప్పిన వారు?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) రవీంద్రుడు
సి) గాంధీజీ డి) జవహర్‌లాల్ నెహ్రూ

24. ''మానవునిలో ప్రకృతి సిద్ధాలైన సహజాతాల అపరిక్వమైన రూపమే క్రీడ'' అని నిర్వచించినది?
ఎ) స్టాన్లీ హాల్ బి) మ్యాక్ డొగల్ సి) ఫ్రోబెల్ డి) కాల్వెల్ కుక్

25. పిల్లల సంపూర్ణాభివృద్ధి కోసం క్రీడా పద్ధతి అమూల్యమైన సాధనం అని అభిప్రాయపడింది?
ఎ) కారల్ గ్రూస్ బి) కాల్వెల్ కుక్ సి) గలిక్ డి) ఫ్రోబెల్

26. ఏ బోధనా పద్ధతిని ''ఎత్తుగడ పద్ధతి'' అని అంటారు?
ఎ) మాంటిసోరి పద్ధతి బి) కిండర్ గార్టెన్ పద్ధతి
సి) క్రీడా పద్ధతి డి) ఉద్యమ పద్ధతి

27. 'మేరియా మాంటిసోరి' ఏ దేశానికి చెందిన వైద్యురాలు?
ఎ) రోమ్ బి) ఇటలీ సి) అమెరికా డి) ఇంగ్లండ్

28. పాఠశాల నిర్వహణ దర్శకురాలి చేతిలో ఉండే బోధనా పద్ధతి?
ఎ) డాల్టన్ పద్ధతి బి) క్రీడా పద్ధతి సి) కిండర్ గార్టెన్ పద్ధతి డి) ప్రాజెక్టు పద్ధతి

29. ఉద్యమ పద్ధతి ఎవరు ప్రతిపాదించిన విద్యాతత్త్వ మూల సూత్రాలపై ఆధారపడి ఉంటుంది?
ఎ) జాన్ డ్యూయీ బి) ఫ్రోబెల్ సి) మాంటిసోరి డి) స్టీవెన్ సన్

30. 'మిస్ గల్' అనే ఆంగ్ల వనిత కనిపెట్టిన బోధనా పద్ధతి?
ఎ) ప్రాకెజ్టు పద్ధతి బి) ఉద్యమ పద్ధతి సి) ప్రకల్పనా పద్ధతి డి) పైవన్నీ

31. డాల్టన్ పద్ధతికి మరో పేరు?
ఎ) నియోజనాల పద్ధతి బి) వైయక్తిక పద్ధతి సి) మొదటి రెండు డి) శాస్త్రీయ పద్ధతి

32. 'శిశు కేంద్ర విద్య' సాగాలి అనేది ఎవరి సిద్ధాంతం?
ఎ) బ్లూమ్ సిద్ధాంతం బి) ఫ్రోబెల్ సిద్ధాంతం సి) డాల్టన్ పద్ధతి డి) రూసో సిద్ధాంతం

33. అధ్యయనాంశాలను చిన్న కృత్యాలుగా తయారుచేసి బోధనలో మంచి ఫలితాలను పొందినవారు?
ఎ) స్కిన్నర్ బి) పార్క్ సి) గిల్బర్ట్ డి) గుడ్ మాన్

34. 'బృంద బోధన' భావనను వ్యాప్తిచేసిన విద్యావేత్త?
ఎ) ఫ్రాంచిస్ ఛేస్ బి) లయాడ్ ట్రంప్ సి) మొదటి ఇద్దరు డి) యం.బి. నాయక్

35. గురుకుల పాఠశాలల్లో అనుసరిస్తున్న అధ్యయన పద్ధతి?
ఎ) బృంద బోధన బి) పర్యవేక్షణాధ్యయనం

సి) సూక్ష్మ బోధన డి) కృత్యాధార బోధన

## సమాధానాలు

1) బి 2) డి 3) ఎ 4) ఎ 5) సి 6) డి 7) డి 8) ఎ 9) సి 10) ఎ 11) బి 12) బి 13) డి 14) డి 15) ఎ 16) సి 17) డి 18) బి 19) ఎ 20) డి 21) సి 22) సి 23) ఎ 24) బి 25) డి 26) సి 27) బి 28) సి 29) ఎ 30) డి 31) సి 32) ఎ 33) సి 34) సి 35) బి

SAKSHI